క్లుప్తంగా

ధర్మవరంలో వకీల్‌సాబ్ భామ



దుస్తుల షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హీరోయిన్ అనన్య

ధర్మవరం అర్బన్: మల్లేశం మూవీతో ఎంట్రీ ఇచ్చి వకీల్‌సాబ్‌తో గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల బుధవారం ధర్మవరంలో సందడి చేశారు. పట్టణంలోని పార్థసారథినగర్‌లో ట్విల్స్ శ్రీ విజయలక్ష్మి దుస్తుల షాపును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. విషయం తెలుసుకున్న స్థానికులు అనన్యను చూసేందుకు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్‌చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పరామర్శ

ధర్మవరం: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గడ్డం రంగ కాలికి గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నాడు. ఆయనను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బాధ్యతల స్వీకరణ



డాక్టర్ విజయలక్ష్మి

కదిరి టౌన్: కదిరి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

జగనన్న విద్యా కానుక ఓ వరం

నల్లమాడ: జగనన్న విద్యా కానుక విద్యార్థులకు వరం లాంటిదని జిల్లా సర్వశిక్షా అభియాన్ కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి (సీఎంఓ) ఓబులపతి అన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు నిల్వ చేసిన కస్తూరి బా పాఠశాల స్టాక్‌పాయింట్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. జగనన్న విద్యా కానుక కింద నాలుగో విడతలో విద్యార్థులకు నాణ్యమైన కిట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సాధారణ పరీక్షల బోర్డు (డీసీఈబీ) కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ వేమనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన కోచింగ్ క్యాంప్

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 1 నుంచి జరుగుతున్న టేబుల్ టెన్నిస్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ బుధవారం ముగిసింది. నెల రోజులపాటు క్యాంప్ నిర్వహించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ డా. స్మిత పేర్కొన్నారు. విద్యార్థులకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

డ్రిప్ మంజూరుకు రిజిస్ట్రేషన్లు

కదిరి అర్బన్: డ్రిప్ కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీఎంఐపీ ఎంఐఏఓ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 5 ఎకరాలలోపు ఉన్న రైతులకు 90 శాతం, 5 నుంచి 10 ఎకరాల భూమి ఉన్న రైతులకు 70 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు స్ప్రింక్లర్ల సెట్‌పై 55 శాతం, ఆపైన 12-50 ఎకరాల వరకూ 45 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు.

4 నుంచి క్రికెట్ టోర్నీ

తనకల్లు: మండల పరిధిలోని గందోడివారిపల్లిలో ఈ నెల 4వ తేదీ నుంచి డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు ఎస్. ఆది, జీ.హరిప్రసాద్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 4వ తేదీ లోపు జట్ల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు రూ. 10,016, రన్నర్స్‌కు 7,016 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 8500840007, 9346437871,9502090453 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.


వైభవం.. కల్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో సీతారాములు

కదిరి టౌన్: కదిరి మున్సిపల్ పరిధిలోని సైదాపురంలో సల్లాపురమ్మ గ్రామదేవత ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

మొక్కజొన్న తోటకు నిప్పు



కనగానపల్లి: భానుకోటలో బుధవారం కోత కోసిన మొక్కజొన్న పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు.కంకులతో ఉన్న పంట మొత్తం కాలిపోయింది. డ్రిప్పు పరికరాలు కాలిపోయాయి. రూ.లక్ష దాకా నష్టం జరిగిందని బాధితుడు పరంధామరెడ్డి తెలిపారు.

వైద్యం.. అత్యాధునికం!



కదిరి ఏరియా ఆస్పత్రిలో రూ.18 కోట్లతో నిర్మితమవుతున్న భవనాలు



అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకున్న కుటాగుళ్ల అర్బన్ హెల్త్ సెంటర్

- రూ.18 కోట్లతో ఆస్పత్రి భవనాల నిర్మాణం
- ప్రైవేటుకు దీటుగా ముస్తాబవుతున్న వైద్యశాలలు

కదిరి టౌన్: పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారు. కదిరిలోని ఏరియా ఆసుపత్రిలో ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా వైద్యం అందించాలనే లక్ష్యంతో నూతన హంగులతో భవన నిర్మాణం జరుగుతోంది. నాడు–నేడు పథకం కింద ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి రూ.18 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆసుపత్రిలోని పాత గదులను పడగొట్టి నూతనంగా ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.

ఇప్పటికే రెండు చోట్ల పూర్తి..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, విద్యా రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగానే కదిరి మున్సిపాల్టీకి నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ. 80 లక్షల చొప్పున నిధులు సైతం ప్రభుత్వం మంజూరు చేసింది. కుటాగుళ్ల, మూర్తిపల్లిలో అర్బన్‌హెల్త్ సెంటర్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవడంతో స్థానిక ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సైతం సులువుగా అందుతున్నాయి. నిజాంవలీ కాలనీ, రాజీవ్‌గాంధీ నగర్‌లో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ప్రభుత్వ చర్యలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభినందనీయం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నూతన పథకాలు ప్రవేశపెట్టడం బాగుంది. ప్రజలకు వైద్యం ఇంటి వద్దనే అందిస్తున్నారు. ఈ ప్రభుత్వ చర్యలను పార్టీలకతీతంగా ఎవరైనా మెచ్చుకోవాల్సిందే.

– శ్రీనివాసులు, కదిరి

మెరుగైన సేవలు



కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని హంగులతో నూతన భవనాలు నిర్మాణమవుతున్నాయి. దీంతో మెరుగైన వైద్య సదుపాయాలు ప్రజలకు అందుతాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఆధునిక వైద్యం చేరువ కానుంది.

– డాక్టర్ హుస్సేన్, ఆసుపత్రి వైద్యుడు

మంచి వైద్యం అందించడమే లక్ష్యం



పేదలకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉండేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు చేపట్టారు. కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం. ఆసుపత్రిలో భవనాల నిర్మాణాలు మూడు నెలల్లోగా పూర్తి కానున్నాయి. ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందుతుంది. వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ సిద్దారెడ్డి, ఎమ్మెల్యే, కదిరి

సేవాభావం.. అభినందనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్యశిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రఖ్యాత నారాయణ హృదయాలయ ఆసుపత్రి వైద్యులు ఉచితంగా గుండె వైద్యశిబిరాన్ని నిర్వహించడం హర్షించదగిన విషయమన్నారు. వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేసిన భారతీయ అంబేడ్కర్ సేన నాయకుల సేవాభావం అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డికి పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్‌బాబు, ఇతర వైద్యులు కలిసి 300 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి,ఎంపీపీ రమణారెడ్డి, నాయకులు శ్రీనివాసులనాయుడు, నీలకంఠారెడ్డి, చిదానందరెడ్డి, రామ్ దేశాయ్, శ్రీనివాసులు, జిల్లా డీవీఎంసీ సభ్యుడు ఆరుద్ర శ్రీనివాసులు, బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ రమణ, లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఈర్ల రమణ, నాయకులు శంకరప్ప, మస్తానప్ప,నరసింహమూర్తి, బావాజీ, శ్రీరాములు తదితరులున్నారు.

విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో ఎమ్మెల్యే

దిగువ తొట్లిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అర్చకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు.

పరామర్శ

తలుపుల: కొవ్వూరివాండ్లపల్లికి చెందిన కే. క్రిష్టారెడ్డికి ఇటీవల ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి బుధవారం బాధితున్ని పరామర్శించారు. ఎమ్మెల్యే తోపాటు మాజీ సర్పంచ్ పురుషోత్తంరెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకేబాబు (క్రిష్టారెడ్డి), లోకనాథరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, గంగిరెడ్డి ఉన్నారు.

వార్డుల్లో వీధిలైట్లు వేయించాలి



హాజరైన కౌన్సిలర్లు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

ధర్మవరం: వార్డుల్లో వీధిలైట్లు వేయించాలని పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్‌కు విన్నవించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బుధవారం నూతన చైర్‌పర్సన్ యర్రగుంట్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు గడ్డం వరలక్ష్మి, గోరకాటి పురుషోత్తంరెడ్డి కోరారు. దీనిపై చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషాను చైర్‌పర్సన్ ఆదేశించారు. 25వ వార్డు ప్రియాంకనగర్‌లో సీసీ రోడ్డు, కాలువలతో దిగువ భాగాన ఉన్న ఇళ్ల వద్దకు మురుగునీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ చైర్‌పర్సన్‌కు వివరించారు. కాలువలను నిర్మించేలా ప్రతిపాదనలు పెట్టాలని ఇంజినీరింగ్ అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. పట్టణంలో వాటర్ ఫిల్టర్ నిర్వాహకులు రూ.10 చొప్పున క్యానుకు వసూలు చేస్తున్నారని, దీనిపై దృష్టి సారించి ప్రజలకు భారం కాకుండా తగ్గించాలని కోఆప్షన్ సభ్యులు రామకృష్ణ, కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ప్రతి సోమవారం సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని కౌన్సిలర్ శివ తెలిపారు. అనంతరం తాత్కాలిక చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మిని కౌన్సిలర్లు, అధికారులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

వార్డుల్లో సదుపాయాల కల్పనపై దృష్టి



కౌన్సిల్ సమావేశ దృశ్యం

కదిరి: పట్టణంలోని వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిద్దామని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా అధ్యక్షతన జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు. రెండేళ్లుగా నిధులు ఎక్కువగా రోడ్ల ఏర్పాటుకు ఖర్చు చేశామని, ఇకపై వార్డుల్లో కాలువల నిర్మాణం, మంచినీటి పైప్‌లైన్ల ఏర్పాటు, వీధి దీపాలు, రోడ్ల నిర్మాణం వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చిద్దామని కౌన్సిలర్‌లు కిన్నెర కళ్యాణ్, షబ్బీర్ ఇంకా పలువురు సూచించారు. తమ వార్డుల్లో పని చేస్తున్న వార్డు వలంటీర్లను ఎందుకు తొలగించారని 10వ వార్డు కౌన్సిలర్ దిల్షాదున్నిసా ప్రశ్నించారు. విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో తొలగించామని కమిషనర్ శ్రీహరిబాబు సమాధానమిచ్చారు. వలంటీర్ల ఎంపికకు నోటిఫికేషన్ విడుదలైై, అప్పుడు వారు దరఖాస్తు చేసుకుంటే తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై పరిశీలిస్తామని కమిషనర్ తెలిపారు. మున్సిపల్ షాపింగ్ అద్దె గదుల టెండర్‌ను మరోసారి నిర్వహించాలని, తక్కువ ధరకు అద్దె గదుల కేటాయింపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. చెత్త తరలింపు కోసం మరిన్ని ఆటోల కొనుగోలు అక్కర లేదని కౌన్సిలర్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ ఆటోలతో పెద్దగా భారం పడదని, చిన్న చిన్న వీధుల్లో చెత్త సేకరణకు ఆటోల అవసరం ఎంతైనా ఉందని కమిషనర్ సమాధానమిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిహామీలో అక్రమాలు అవాస్తవం

కనగానపల్లి: ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగాయన్నది అవాస్తవమని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్ తెలిపారు. మండలంలోని తగరకుంటలో బుధవారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. కోనాపురంలో వర్గ విభేదాలతో జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకొని టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. ఉపాధిహామీ పథకం కింద ఉద్యాన పంటలు సాగుచేసిన రైతులకు రెండేళ్లుగా నీళ్ల బిల్లులు రాక ఇబ్బందులుపడుతుంటే, డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద రూ.కోటి కాజేశారని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు.

రూ.కోట్లు దోచింది టీడీపీ నాయకులే..

టీడీపీ హయాంలో చేపట్టిన నీరు – చెట్టు పథకం ద్వారా ఉపాధి హామీ నిధులు రూ.కోట్లు దోచింది టీడీపీ నాయకులేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, గంగుల సుధీర్‌రెడ్డి అన్నారు. కనగానపల్లిలో వాటర్ షెడ్ పథకం ద్వారా రూ.లక్షలు పక్కదారి పట్టించారన్నారు. సమావేశంలో దృశ కళల అకాడమీ స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ అంకె అశోక్, నాయకులు ముక్తాపురం రమణారెడ్డి, పెద్దిరెడ్డి, నాగభూషణ, అనిల్, నారాయణరెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ

ధర్మవరం అర్బన్: ఉచిత చెస్ టోర్నీతో క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని కళాజ్యోతి కార్యదర్శి శింగనమల రామకృష్ణ, రిటైర్డ్ లెక్చరర్ సోమశేఖర్‌లు తెలిపారు. స్థానిక కళాజ్యోతిలో బుధవారం సాయంత్రం ఉచిత వేసవి చదరంగం, టేబుల్ టెన్నిస్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం హర్షణీయమని తెలిపారు. కార్యక్రమంలో హిందీ పండిట్ వేణుగోపాలాచార్యులు, ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌నాయుడు తదితరులున్నారు.

నేటి నుంచి ఆలయ పునఃప్రతిష్టాపనోత్సవాలు

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం గంగిరెడ్డిపల్లి సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పునఃప్రతిష్టాపనోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. 3వ తేదీ వరకూ ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి రోజు యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, గంగ పూజ, కలశ పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.

'అసంబద్ధ బదిలీలను సరిచేయాలి'

ప్రశాంతి నిలయం: ఉపాధ్యాయ బదిలీలలోని అసంబద్ధాలను సరిచేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్ తెలిపారు. కొత్తచెరువు మండల శాఖ అధ్యక్షుడు సాయిశివ అధ్యక్షతన బుధవారం ఏపీటీఎఫ్ పుట్టపర్తి జోన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాధవ, హరిప్రసాద్, రామసుబ్బమ్మ, చలపతి, భాస్కర్, జయరాం, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందిస్తేనే మంచి గుర్తింపు

బత్తలపల్లి: ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు ఉంటుందని ట్రాన్స్‌కో ఎస్ఈ సురేంద్ర అన్నారు. బుధవారం బత్తలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పోట్లమర్రి ఏఎల్ఎంగా భాస్కర్‌రెడ్డి విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేస్తుండడంతో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ట్రాన్స్‌కో ఏఈ శివయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా ఎస్ఈ సురేంద్ర, డీఈఈ రఘు, బుక్కరాయసముద్రం ఏఈ బిల్లే ప్రతాప్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జేఏసీ పోతులయ్య, రైతులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం: చేనేత కార్మికులు ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్‌చార్జ్ బాలిరెడ్డిలు తెలిపారు. పట్టణంలోని సుందరయ్యనగర్ సచివాలయంలో బుధవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణారెడ్డి, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టాంప్ డ్యూటీ పెంచడం సరికాదు

ధర్మవరం అర్బన్: స్టేట్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్‌లో భాగంగా స్టాంప్ డ్యూటీ అదనంగా రూ.20 పెంచడం సరికాదని న్యాయవాదులు తెలిపారు. ఈ మేరకు ధర్మవరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం తీర్మానం చేశారు. కక్షిదారులపై అదనపు భారం మోపే యాక్ట్ 6 ఆఫ్ 2023ను ఖండించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు, జనరల్ కార్యదర్శి రాఘవేంద్ర తదితరులున్నారు.

పొగాకు తినడం మానాలి

కదిరి టౌన్: ప్రపంచ పొగాకు దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ ఐనొద్దీన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. టవర్‌క్లాక్‌వద్ద మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త శమంతకమణి, వనజ, రవిశంకర్, ముస్తఫా, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సెల్విసాల్మన్ ర్యాలీని ప్రారంభించారు. వైద్యులు నజీర్, వైష్ణవి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి: పొగాకు, గుట్కాలను మానితే క్యాన్సర్ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగిరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బత్తలపల్లి పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, నారమ్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బసవన్న కట్ట సర్కిల్ వరకూ డాక్టర్ నాగార్జునరెడ్డి, డా.గణేనాయక్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ భారతి, సూపర్‌వైజర్ రెడ్డెమ్మ, ఏఎన్ఎం రాధా భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండలంలోని మొలకవేముల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మలకవేముల క్రాస్‌లో వైద్య సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్రనాయక్, ఆరోగ్యవిస్తరణ అధికారి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓరువాయిలో డీఎస్పీ పర్యటన

నల్లచెరువు: మండల పరిధిలోని ఓరువాయి గ్రామంలో బుధవారం డీఎస్పీ శ్రీలత పర్యటించారు. ప్రజలు పొగాకు, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. పేకాట, కోడి పందాలు, పశువుల అక్రమ రవాణా, గుట్కా విక్రయం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

లెక్చరర్ వీరాస్వామికి అరుదైన గౌరవం



కదిరి అర్బన్: కదిరి ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వేముల వీరాస్వామికి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక ఏషియన్ అడ్మిరబుల్ అచీవర్స్ -2013 పుస్తకంలో ఆయన చోటు దక్కించుకున్నారు. ఆసియా ఖండంలోని పలు దేశాల్లో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారితో ఢిల్లీకి చెందిన ఓ ప్రతిష్టాత్మక సంస్థ ఈ పుస్తకాన్ని రూపొందించింది.